REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 31-7-59

# జమీన్ రైతు

సంపుటి 31 ; సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు : సంపాదకుడు :: నెల్లూరు శ్రీరామమూర్తి ; సంచిక 31

## మనసులొకచోట- మనుష్యులొకపార్టీలో!

—o—

### మాజీలోక్‌పార్టీవారి సంకటస్థితి

—o—

### ఓబులరెడ్డిగారు స్వతంత్రపార్టీలో చేరుతున్నారు: అందరూచేరాలని ప్రయత్నాలు జరుగుతున్నవి.

#### సోషలిస్టు డెమొక్రటిక్‌పార్టీ విడిపోవడమో, లేక క్రొత్తపార్టీతో చేతులు కలపడమో తప్పని పరిస్థితి

ఆరు వారాలక్రితం, స్వతంత్రపార్టీ అవతరణ సందర్భంలో సోషలిస్టు డెమొక్రటిక్ పార్టీ వైఖరిని ప్రస్తావించి, సోషలిస్టులు డెమొక్రట్లు ఎంతతొందరగా ఏకమైనారో, అంత వేగంగా విడిపోయే సూచనలు కనపడుతున్నవని "జమీన్‌రైతు" హైదరాబాదు విలేకరి వ్రాశాడు.

అది వెన్వెంటనే గాకపోయినా, కొంత కాలం తర్వాతనైనా తప్పదని, యిటీవలి కొన్ని సంఘటనలు చూచినతర్వాత, భావించవలసి వస్తున్నది.

**భావతరంగాలు**
మా రాజకీయ పరిశీలకుడు

ఆంధ్ర రాజకీయాలలో రంగాగారు నేతగా; లచ్చన్న వగైరా వారి అనుచరులుగా వుండేవారు. వారి మధ్య సంబంధం అంత పురాతనమైనది; అంత ఛేదించరానిది. కొంత ముందు వెనుకలు లేదేగాని, లచ్చన్న ప్రభృతులు, రంగాగారు కాంగ్రెసునుండి నిష్క్రమించడం అప్పట్లో ఖాయమైంది. అయితే బయటబడుటకు లచ్చన్న వగైరాలకు హైదరాబాదులో అనుకూలించినంత త్వరగా; ఢిల్లీలో రంగాగారికి అనుకూలించలేదు. అయితే హైదరాబాదు నిష్క్రమణం ఆకారణంగా, అనుకూల వాతావరణంలో జరిగింది. అందువల్లనే అది ప్రజలలో వారు ఆశించినంత సంచలనాన్ని కల్గించలేదు; ఆశలు రేకెత్తించలేదు. తర్వాత సోషలిస్టు డెమొక్రటిక్ పార్టీ అవతరణకూడా అంత వుత్సాహాన్ని కల్గించలేదు. ఈ పరిస్థితి ఆ పార్టీవారికి నిరాశాజనకంగానే వుండినది.

రంగాగారి నిష్క్రమణం అట్లాగాదు. వారు ఒక ముఖ్యమైన ఆశయంమీద కాంగ్రెస్‌తో విభేదించారు; ఆ సమస్య విషయంలో కాంగ్రెస్‌దే తప్పు అనే అభిప్రాయం కల్గించారు; తన వాదనకు ప్రజా సానుభూతి వున్నదని భావించారు; తన ఆశయాదర్శాలకు తగినపార్టీ ఏర్పడేవరకు, వారు కాంగ్రెస్‌ను వీడలేదు. వచ్చిన పదవకాశాన్ని జారవిడువకుండా సకాలంలో చక్కగా వినియోగించుకున్న సంఘటన, రంగాగారి ముప్పయ్యేళ్ల రాజకీయ జీవితంలో, యిదే మొదటిదేమో!

రంగాగారు స్వతంత్రపార్టీ నాయకత్వం వహించడం, సోషలిస్టు డెమొక్రటిక్ పార్టీలో దిక్కుతోచని వారిఅనుయాయులను సంకట స్థితిలో పెట్టివేసింది. బయటపడడమా?—రాజకీయ అస్థిరత్వానికి, ప్రజా వ్యతిరేకతకు గురి కావడమౌతుంది; సోషలిస్టు ప్రజాసోషలిస్టు పార్టీల వాకిట నెట్టట్లో ముంచడమవుతుంది. అందులోనే వుండిపోవడమా?— ఆత్మవిరుద్ధమైన కార్యం. ఈ భావ సంఘర్షణలో సోషలిస్టు డెమొక్రటిక్ పార్టీలోని డెమొక్రట్లు, ముఖ్యంగా మాజీలోక్ పార్టీవారు, మునిగితేలుతున్నారు. ఇప్పటివరకు వీరి మనసులొక పార్టీలో; మనుష్యులు మరొకపార్టీలో వుండడం జరుగుతున్నది. దీని వ్యవసానం ఏమౌతుందో?

ఒక్క విషయంమాత్రం సో. డె. పార్టీలోని ముఖ్యులు గుర్తిస్తున్నట్లున్నది, ఇటు కాంగ్రెసు, అటు కమ్యూనిస్టుల నెదిరించి, స్వతంత్రంగా నిలవాలనుకున్నపుడు, ఆంధ్రకు సంబంధించినంతవరకైనా, స్వతంత్ర పార్టీతో స్నేహం తప్పనిసరని వారి అభిప్రాయం. విజయనగరంరాజా తదితర సోషలిస్టుల ఆలోచనలు ఎట్లున్నవో తెలియదు.

—కొరవ 6 వ పేజీలో

## హైదరాబాద్ లేఖ

*** మా విలేకరి ***

### మూడు సంవత్సరాలనుండి పునర్వ్యవస్థీకరణ జరుగుతూనేవున్న ప్రభుత్వ సమాచారశాఖ!

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ సమాచారశాఖ పునర్వ్యవస్థీకరణ గురించి సంజీవరెడ్డి మంత్రివర్గం ఇంతవరకు తగునిర్ణయానికి రాలేకపోయింది. ముఖ్యమంత్రి మొదట ఈ శాఖకు అధికత్వం వహించినప్పుడు ముందు ప్రకాశం మంత్రివర్గం నియమించిన త్రిపురనేని గోపీచంద్ గారిని పంపించివేశారు. తరువాత రామకృష్ణారావు ప్రభుత్వం నియమించిన కపిల కాశీపతి గారిని పంపించేసి, డిప్యూటీ డైరక్టరుగా వుంటున్న నర్సింగరావు మాన్వే గారిని "ఇన్-చార్జి" డైరక్టరుగా నియమించారు. శ్రీ మాన్వే రెండేళ్లనుంచి ఇలా "ఇన్ - చార్జి" గానే ఉంటున్నారు.

వల్లూరు బసవరాజుగారు, [illegible] శాఖతోపాటు ఈ సమాచారశాఖనుకూడా చేబట్టినప్పుడు ఈ శాఖ "వుపయోగం ఇతోధికం" చేసేటందుకు మార్గాలు సూచించమని, ముగ్గురు సభ్యులతో, బూర్ల వెంకటేశ్వరరావు గారి అధ్యక్షతన, ఒక సంఘం వేయడం, ఈ సంఘ సభ్యుల ఎన్నిక ఏ విధంగా జరిగింది "జమీన్‌రైతు" పాఠకులకు తెలిసిందే. ఈ సంఘం పనిపూర్తిచేసిందో లేదో బసవరాజు గారు మంత్రిపదవినుంచి వైదొలగడం, శ్రీ బలుసు శ్రీభాకర పట్టాభిరామారావు గారు ఈ శాఖకు కొత్తమంత్రి కావడం జరిగింది. ఆయన వెంటనే తనే అధ్యక్షుడుగా ఏడుగురు సభ్యులతో ఇంకొక సంఘాన్ని వేశారు. ఇందులో పాత సంఘంలోని సార్లవారు మూకలవారు వున్నారు కాని "ఆంధ్రజనత" సంపాదకుడు కూచిమంచి సుబ్రహ్మణ్యం గారు మాత్రం లేరు. ఈయనబదులు మరికొందరు స్థానిక ఎడిటర్లను, ఉద్యోగులను తీసుకొన్నారు. ఉర్దూ పత్రికల పక్షాన "పైసా" పత్రిక సంపాదకుడు సూరుల్లాఖాద్రి గారిని తీసుకున్నారు. కానీ ఉర్దూలో పైసా అంటారు. ఈయన పత్రిక ధరకూడా అంతే. ఈయనను ఉర్దూపత్రికల పక్షాన తీసుకోవడం మొత్తం ఉర్దూ పత్రికలోకానికే అవమానమని ఉర్దూ సంపాదకులంతా ఏకకంఠంతో భావిస్తున్నారు.

ఈ సంఘసభ్యుల నియామకం పద్ధతి చూస్తే ఈ సంఘం సమర్థవంతంగా పనిచేసి సమాచారశాఖ వుపయోగాన్ని ఇనుమడించడానికి వీలుగా తగు సలహాలు ఇవ్వడానికి ఈ సంఘాన్ని ఉద్దేశించినట్టు కనబడదు. పైగా ఈ సంఘంలో ప్రభుత్వానికి మరి

—కొరవ 12 వ పేజీలో

మలబద్ధకము మిమ్ము క్రుంగదీయుచున్నదా!

**ఆరోగ్య లేహ్యము**

( Registered )

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము' సేవించిన పొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పాలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి, రక్తవృద్ధిపరచుచు మెదడును దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. కడుపునొప్పులు, కీళ్లనొప్పులు మలేరియాచలిజ్వరాలకు దివ్యౌషధం. రుచి సువాసన కలిగియుండును.

ప్రతియింట నుండదగిన సంజీవిని!

20 తులముల డబ్బీ 2-0-0 * శాంపిల్ డబ్బీ 0-6-0

అన్ని మందుల షాపులలో దొరకును.

బాదిలాస్‌ఫార్మసి, సుబేదారుపేట - నెల్లూరు




# మళయాళ మనోరమా! నీ కెన్ని స్వయంవరాలమ్మా?

మళయాళ మనోరమా! నీకెన్ని స్వయంవరాలమ్మా? నీవు దమయంతివా, ద్రౌపదివా? కాక కేరళకన్య అనే నామధేయంతో భావి కాలాన చరిత్ర ప్రసిద్ధిని పొందెదవా?

దమయంతి అనలుడే కావాలన్నది. ద్రౌపదికి అయిదుగురుభర్తలే. తగాదా లేదు. నీ పరిస్థితి వింతగావున్నది. ఒకడు నిన్ను వలచే, చేబట్టెనో లేదో, మిగిలిన అభ్యర్థులు ఈర్ష్యాళువులై నిన్ను గ్రహించిన తీరని పర్వ సంకటములపాలు చేస్తున్నారు.

ఏమని చేయ రాదమ్మా? అభ్యర్థి తర్వాత అభ్యర్థి నీతో రమించి, సుఖించవచ్చునని అభ్యర్థులమధ్య ఒడంబడిక చేయించరాదా? (స్థానిక స్వపరిపాలన రంగంలో ఇట్లా జరుగుతూ వున్నది.)

కొందరు నిన్ను ద్రౌపదిగా చేయవలెనని చూస్తున్నారు. కాని ద్రౌపది భర్తలవంటి భర్తలు నీకు లభ్యంకావద్దూ? ప్రస్తుతం, తాత్కాలికంగా నీకు విమోచనం తప్పదు.

◆ ◆ ◆

కేరళలో సర్వోదయంవారు కూడా ప్రభుత్వం వైదొలగి ఎన్నికలకు సిద్ధం గావలసిందని అన్నారు. పైనుంచి ఒక్క-పెట్టు పెట్టమని ఇందిరా గాంధికూడా అన్నది. 'నీ చేతను, నా చేతను... ఇద్దరిచేతను' అన్నట్లు అంతా కలిసి ప్రథమ కమ్యూనిస్టు ప్రభుత్వం దించబడిందాకా నిద్రపోవడం లేదు.

పార్టీ రాజకీయాలంటే అటువంటివిట్లాగే కరిణాతం వుంటుందని వ్యాఖ్యానించే సర్వోదయులు కేరళ కమ్యూనిస్టు పరిపాలనావిరావికి సూచించిన మార్గమేమిటి? కేరళలో గొడవ బయలుదేరకముందే సర్వోదయ ప్రముఖుడు

—తరువాత 12 వ పేజీలో



ఆత్మకూరు తాలూకా మహమ్మదాపురం హైస్కూలు ప్రారంభోత్సవం జరిపి ఉపన్యసిస్తున్న శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి. కలెక్టరు శ్రీ బేగ్, పార్లమెంటు సభ్యులు శ్రీ బెజవాడ లక్ష్మీనరసారెడ్డి గారలనుకూడా చిత్రంలో చూడవచ్చు.



మహమ్మదాపురం హైస్కూలుకు 50 వేల రూపాయలిచ్చిన దాతలు శ్రీ కొల్ల చెంచురామిరెడ్డి (ఎడమవైపు); శ్రీ కొల్ల సుబ్బారెడ్డి (కుడివైపు)

# కేరళలో కేంద్రంచర్య నేడో, రేపో!

## వారం పొడవునా ఢిల్లీలో అవిరామంగా చర్చలు

కేరళమీద కేంద్ర ప్రభుత్వ చర్య ఆలస్యమయ్యేకొద్దీ, కేంద్రం జోక్యం విషయంలో భారత ప్రభుత్వంలో భిన్నాభిప్రాయాలేమైనా వున్నవా అని కొందరు సందేహపడవచ్చునుకాని, ఏదో ఒక చర్య తీవ్రంగా కేంద్రప్రభుత్వం తీసుకోక తప్పదని తేలిపోయింది. ప్రెసిడెంటు పాలనను విధించేకంటే, కేరళప్రభుత్వంచేత ఒప్పించి రాజీనామా చేయించి, మధ్యంతర ఎన్నికలు జరిపించాలనేది, ఉన్నత రాజకీయ వర్గాల, ముఖ్యంగా ప్రధాని శ్రీ నెహ్రూ, దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ గారల అభిప్రాయంగా వున్నట్లున్నది.

కాని కమ్యూనిస్టుపార్టీ రాజీనామా యివ్వడానికి, మధ్యంతర ఎన్నికలు జరిపించడానికి వ్యతిరేకించుటవల్ల నేమి, రోజురోజుకు శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తున్నదాన్నిబట్టి యిక ప్రెసిడెంటు పాలన మినహా మార్గాంతరం లేదనికూడ తేలిపోయింది. కాని కేంద్రజోక్యం పార్లమెంటు చర్చలకు ముందా వెనుకా అనేది తేలవలసివున్నది.

కేరళ కాంగ్రెసుసంఘం రాష్ట్రపతికి, కేరళ గవర్నరుకు సమర్పించిన అభియోగ పత్రంమీద, కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి రిపోర్టుకోసం యింతవరకు వేచివుండవలసి వచ్చినందువల్లనే ముఖ్యంగా కేంద్రప్రభుత్వచర్య విషయంలో కొంత ఆలస్యమైంది. ఈపాటికి కేరళ గవర్నర్ రిపోర్టు అంది వుంటుంది. ఈ నెల 29 తేదీన జరిగే కేంద్రమంత్రివర్గ సమావేశంలో, కేరళనుగురించి నిర్ణయం జరుగగలదని భావించబడుతున్నది. ఆ తర్వాత రెండు మూడు రోజులలో రాష్ట్రపతి అధికారప్రకటన వెలువడినా, ఆశ్చర్యం లేదు. అందుకే కాబోలు ఆగస్టు 4 తేదీ స్వాతంత్ర్య

### ఈ వారంలో కేరళ

దినోత్సవాలలో పాల్గొనుటకై హైదరాబాదు వెళ్ళవలసిన ప్రెసిడెంటు శ్రీ ప్రసాద్ తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు.

ఆగస్టు 1 తేదీ కాంగ్రెసు పార్లమెంటు సభ్యులను సమావేశపరచి, కేరళ విషయంలో కాంగ్రెస్ హైకమాండు వైఖరిని కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి వెలువరించబోతున్నారు. భారత ప్రధాని శ్రీ నెహ్రూకూడ ఆసమావేశంలో పాల్గొనబోతున్నారు కాబట్టి, ఆ సమయానికి కేంద్ర ప్రభుత్వవైఖరి సూచనప్రాయంగానైనా తెలియజేయబడవచ్చు.

### మలబార్ పోలీస్ దౌష్ట్యం

వెంటనే, కనీసం పార్లమెంటు సమావేశం ప్రారంభమయ్యే వరకైనా కేంద్రప్రభుత్వం జోక్యంవుండదని భావించి, సత్యాగ్రహులను భీతావహులనుగా చేయుటకు, కేరళ ఉద్యమం నీరుగారి పోతుందని పెట్టుకున్న ఆశలు అడియాసలు కాగా, కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం రెచ్చిపోయి హింసాకాండకు పూనుకున్నది. 1942 ఆటుతర్వాత స్వాతంత్ర్యోద్యమాలను అణచివేయుటకు ఏర్పాటుచేసిన మలబార్ స్పెషల్ పోలీసులను, కేరళ ప్రజలపైకి ఉసిగొల్పారు. మలబార్ పోలీసు, సత్యాగ్రహులను, సత్యాగ్రహులు కానివారిని, బాటసారులను, స్త్రీలను, కడకు పోలీసులనుగాన్ని పైతం నిర్దాక్షిణ్యంగా, కన్నుమిన్ను గానక లాఠీలతో బాదుతున్నారు. మలబార్ స్పెషల్ పోలీసు దౌష్ట్యాలు వర్ణనాతీతంగావున్నవి. ఇవి ఢిల్లీ రాజకీయవర్గాలను సహితం కలవరపరుస్తున్నవి.

### వారంలో రెండుసార్లు పోలీసు కాల్పులు

మలబార్ స్పెషల్ పోలీసులను ప్రయోగించినప్పటికీ, ప్రతిపక్షాల చిత్తస్థైర్యం సడల లేదు. వారు భీతావహం చెందడంలేదు. ప్రశాంతంగానే సత్యాగ్రహాలు, పికెటింగ్ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. ఎట్లయినా ఉద్యమాన్ని [illegible] కేరళ ప్రభుత్వం పోలీసు కాల్పులను జరిపిస్తున్నది. ఈ వారంలో అల్లెప్పీ జిల్లాలోని [illegible] జక్షన్ దగ్గర ఒకసారి, [illegible] వైకోమ్ [illegible]

—తరువాత 8 వ పేజీలో

స్త్రీలకు చీరే శృంగారం!



రాయవరపు శంకరయ్య & సన్సు
Cloth Merchants
ట్రంకురోడ్డు — నెల్లూరు
Telephone : 135.

